రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 85. నమోస్తు దేవీ సురపూజితా

ప॥ నమోస్తు దేవీ సురపూజితా - నమోస్తు మాతా శక్తి ప్రదాతా

ఆద్యంత రహితా... అమేయాత్మా పరమేశ్వరీ ॥నమోస్తు॥

చ॥1 శ్రీహరి హృదయ నివాసినీ - క్షీరాబ్ధితనయా శ్రీకారదీప్తి

పంకజవాసిని మంగళరూపిణి - ఐశ్వర్యదాయిని శ్రీ మహాలక్ష్మి ॥నమోస్తు॥

చ॥2 కామకోటి పీఠవాసిని - కోమల కచ్ఛపి వీణాపాణీ

దేవతా వందిత పావనచరణ - మంజులహాసిని శ్రీ సరస్వతీ ॥నమోస్తు॥

చ॥3 శివానందలహరి శ్రీ శాంకరి - భవము దీర్చు భువనేశ్వరీ

మహిషాసుర దానవ మర్దిని - అర్ధనారీశ్వరి శ్రీ పార్వతి ॥నమోస్తు॥